దాడిలో చిరిగిన అంగిని చూపుతున్న మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్

బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ దాడి

పరకాల, మే 13: ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించి బీఆర్ఎస్ శ్రేణులపై కాంగ్రెస్ నాయకులు దాడి చేయగా పలువురు తీవ్రంగా గాయపడిన ఘటన హనుమకొండ జిల్లా పరకాల మండలంలోని నాగారంలో చోటు చేసుకుంది. గ్రామంలో ఎన్నికల జరుగుతున్న క్రమంలో బీఆర్ఎస్ నాయకులు చింతిరెడ్డి సాంబరెడ్డి, చిట్టిరెడ్డి రత్నాకర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గుండెబోయిన నాగయ్య పోలింగ్ సరళిపై చర్చించుకుంటున్నారు. కొంత మంది కాంగ్రెస్ శ్రేణులు వారిపై కర్రలతో దాడి చేయగా, రత్నాకర్‌రెడ్డి తీవ్రంగా గాయపడ్డాడు. మాజీ ఎంపీటీసీ ఏరుకొండ శ్రీనివాస్ తన బైక్‌పై పెట్రోల్ పోసుకోవడానికి బస్టాండ్ వద్దకు వెళ్లగా అకారణంగా అతడిపై కూడా దాడి చేసి గాయపరిచారు. దాడి చేసిన కాంగ్రెస్ నాయకులపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలంటూ బీఆర్ఎస్ శ్రేణులు బాధితుల కుటుంబసభ్యులతో కలిసి కలిసి పోలీస్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేశారు. మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని దాడి చేసిన వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

వివాదాస్పదంగా అర్వింద్ తీరు

- పోలింగ్ సిబ్బందిపై ఆగ్రహం
- బుర్ఖా వేసుకున్నవారిని ఎలా గుర్తు పడుతారు?
- మైనార్టీ ప్రాంతాల్లో రెచ్చగొట్టేలా వ్యవహారం
- పోలీసు అధికారులపైనా దబాయింపు

పోలింగ్ బూత్‌లో ఎంపీ అర్వింద్ వాగ్వాదం

నిజామాబాద్, మే 13 (నమస్తే తెలంగాణ ప్రతినిధి): బీజేపీ ఎంపీ ధర్మపురి అర్వింద్ మరోసారి తన ప్రవర్తనతో వార్తల్లో నిలిచారు. పోలీసులు, పోలింగ్ సిబ్బంది సాక్షిగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని అహ్మద్‌పుర కాలనీలోని నేషనల్ హైస్కూల్ పోలింగ్ కేంద్రంలో ఎంపీ వ్యవహరించిన తీరుపై సర్వత్రా నిరసన వ్యక్తమవుతున్నది. మైనార్టీ ప్రాంతాల్లో దొంగ ఓట్లు వేస్తున్నారని ఆరోపిస్తూ పలుచోట్ల పర్యటించిన అర్వింద్.. సున్నితమైన ప్రాంతంలో పకడ్బందీ పోలీస్ బందోబస్తు నిర్వహించినప్పటికీ తన అనుచరగణంతో పోలింగ్ కేంద్రం ప్రాంగణంలోకి చొచ్చుకెళ్లారు. ముస్లిం ఆచారం ప్రకారం హిజాబ్ ధరించి వచ్చిన మహిళా ఓటర్లను చూసిన అర్వింద్.. వారిని మీరు ఎలా గుర్తు పడుతున్నారు? వారి ముఖానికి ఉన్న బుర్ఖాను తొలగించి చూడాలని ఎన్నికల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలింగ్ బూత్‌లో మహిళా సిబ్బంది అని కూడా చూడకుండా ఎంపీ ఇష్టానుసారంగా వ్యవహరించిన తీరును కొందరు వీడియో తీయగా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

చెంచాగిరి అంటూ నిందలు..

మరోవైపు, పోలీసులపైనా అర్వింద్ చిందులు వేశారు. ఇదే పోలింగ్ స్టేషన్ వద్ద ఓటు వేసిన తర్వాత పలువురు వ్యక్తులు గుమిగూడుతున్నారని, వారిని ఎందుకు అనుమతి ఇస్తున్నారని నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్‌రెడ్డిని నిలదీశారు. చెంచాగిరి చేస్తున్నారా? అని ప్రశ్నించారు. సార్.. ఇక్కడి నుంచి వెళ్లండి.. దయచేసి సహకరించండి.. అని సదరు పోలీస్ అధికారి సంయమనంతో కోరినా నన్ను వెళ్లమనేందుకు నువ్వు ఎవడివి? అంటూ ఏకవచనంతో సంబోధించారు. తనతో జాగ్రత్తగా ఉండాలని మీ కెరీర్‌ను స్పాయిల్ చేసుకోవద్దని అర్వింద్ ఏసీపీని హెచ్చరించారు. ఇక్కడేమీ మార్కెట్ నడుస్తున్నదా? అంటూ పోలింగ్ బూత్ వద్ద పోగైన వారిని ఎంపీ అరవడంపైనా స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేశారు.

వృద్ధాశ్రమంలో ఉంటే ఓటెయ్యొద్దు!

కాంగ్రెస్ నాయకుల జులుం

మహబూబాబాద్, మే 13: ఓల్డ్ ఏజ్ హోమ్‌లో ఉన్న వృద్ధులను ఓటెయ్యకుండా అడ్డుకుని కాంగ్రెస్ నాయకులు జులుం ప్రదర్శించారు. మహబూబాబాద్ మండలంలోని సికింద్రాబాద్ తండాలో దైవకృప అనాథాశ్రమంలో ఏడుగురు వృద్ధులు ఉన్నారు. వారందరికీ ఇక్కడే ఓటుండగా, గతంలోనూ, ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లోనూ వారందరూ ఓటు హక్కును వినియోగించుకున్నారు. సోమవారం వృద్ధులు ఓటు వేసేందుకు పోలింగ్ బూత్‌కు వెళ్లారు. దీంతో కొంతమంది రెడ్డాలకు చెందిన కాంగ్రెస్ నాయకులు అనాథ వృద్ధులను ఓటు వేయొద్దని అడ్డుకున్నారు. దీంతో సికింద్రాబాద్ తండా మాజీ సర్పంచ్ బీఆర్ఎస్ నాయకుడు ఇస్తారి, బీఆర్ఎస్ నాయకుడు కేఎస్ఎన్ రెడ్డికి సమాచారం అందించాడు. పోలింగ్ బూత్‌కు చేరుకున్న కేఎస్ఎన్ రెడ్డి వృద్ధులను ఓటు వేయించేందుకు తీసుకెళ్తుండగా కాంగ్రెస్ నాయకులు మళ్లీ అడ్డుకున్నారు. విషయం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవితకు చేరింది. హుటాహుటిన రెడ్యాల పోలింగ్ బూత్ వద్దకు వెళ్లిన కవితను సైతం అడ్డుకునేందుకు కాంగ్రెస్ శ్రేణులు యత్నించాయి. అక్కడ కొంత సేపు ఘర్షణ వాతావరణం చోటుచేసుకుంది. వారికి ఎక్కడ ఆధార్ కార్డు ఉంటే అక్కడ ఓటు వేస్తారని, ఎంపీ అభ్యర్థి కవిత కాంగ్రెస్ నాయకులకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. చివరికీ తహసీల్దార్ చెప్పినా కాంగ్రెస్ కార్యకర్తలు మద్యం మత్తులో ఉండి వృద్ధులను అక్కడి నుంచి కదలనియ్యలేదు. అందులో ఒకరిని మాత్రమే ఓటు వేసేందుకు పంపారు. మిగతా ఆరుగురు వృద్ధులను ఓటు వేయకుండా అడ్డుకున్నారు.

విద్యా - ఉద్యోగ సమాచారం

జూన్ 9న ఐసర్ ఆప్టిట్యూడ్ టెస్ట్

హైదరాబాద్, మే 13 (నమస్తే తెలంగాణ) : ఐసర్ ఆప్టిట్యూడ్ టెస్ట్ జూన్ 9న నిర్వహించనున్నారు. ఐదేండ్ల బ్యాచిలర్ ఆఫ్ సైన్స్, మాస్టర్ ఆఫ్ సైన్స్ (డ్యూయల్ డిగ్రీ), నాలుగేండ్ల బీఎస్ డిగ్రీ కోర్సుల్లో ఈ పరీక్ష ద్వారా ప్రవేశాలు కల్పిస్తారు. ఐఏటీ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ సోమవారం ముగిసింది. ఈ నెల 16,17 దరఖాస్తుల సవరణకు అవకాశం కల్పించారు.

17న జేఈఈ అడ్వాన్స్‌డ్ అడ్మిట్‌కార్డులు

హైదరాబాద్, మే 13 (నమస్తే తెలంగాణ) : ఐఐటీల్లో బీటెక్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే జేఈఈ అడ్వాన్స్‌డ్ అడ్మిట్‌కార్డులు ఈ నెల 17న ఉదయం 10 గంటలకు విడుదలకానున్నాయి. దేశవ్యాప్తంగా ఈ నెల 26న ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో పరీక్ష నిర్వహిస్తారు.

జేఈఈ లేకుండానే బీఎస్‌లో అడ్మిషన్

హైదరాబాద్, మే 13 (నమస్తే తెలంగాణ) : ఐఐటీల్లో చదవాలంటే జేఈఈ రాయాల్సిందే. కానీ జేఈఈ అవసరం లేకుండానే బ్యాచిలర్ ఇన్ సైన్స్ (బీఎస్) ఎలక్ట్రానిక్ సిస్టమ్స్‌లో అడ్మిషన్లు పొందవచ్చు. ఇలాంటి సువర్ణావకాశాన్ని ఐఐటీ మద్రాస్ కల్పించింది. అభ్యర్థులు ఈ నెల 26 వరకు https://study.iitm.ac.in/es/ లింకు ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. ఇంటర్ పూర్తిచేసిన వారు అర్హులుగా పరిగణిస్తారు.

16 వరకు పీజీఈసెట్ దరఖాస్తుల సవరణ

హైదరాబాద్, మే 13 (నమస్తే తెలంగాణ) : ఎంటెక్, ఎంఫార్మసీ వంటి కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే పీజీఈసెట్ దరఖాస్తుల్లో దొర్లిన తప్పులను ఈ నెల 16 వరకు సవరించుకోవచ్చని జేఎన్టీయూ తెలిపింది. ఇప్పటివరకు 20వేలకుపైగా విద్యార్థులు పీజీఈసెట్ రాసేందుకు దరఖాస్తులు అందజేశారు.

బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీలతపై కేసు

పాతబస్తీలో స్వల్ప ఉద్రిక్తతల మధ్య ముగిసిన పోలింగ్

హైదరాబాద్ సిటీబ్యూరో, మలక్‌పేట, మే 13 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి కొంపెల్ల మాధవీలతపై మలక్‌పేట పోలీసులు కేసు నమోదు చేశారు.సైదాబాద్ డివిజన్ హమాలీ బస్తీలోని హోలీ మదర్స్ గ్రామర్ హైస్కూల్‌లోని పోలింగ్ కేంద్రం(64)లో ఉదయం పోలింగ్ సరళిని పరిశీలనకు బీజేపీ ఎంపీ అభ్యర్థి మాధవీ లత వెళ్లారు. ఈ క్రమంలో రఫత్ ఉన్నీసా (బుర్ఖాలో వచ్చిన మహిళ) ఐడీ కార్డు తీసుకొని తన ముఖాన్ని చూపించాలని కోరగా, ఆమె ముఖ పర్దాను తొలగించి,ముఖాన్ని చూపించారు.ఆధార్ కార్డులో ఉన్న ఫొటోతో ముఖం మ్యాచ్ అవటం లేదని చెప్పిన ఆ మహిళను పంపించాలని బీఎల్‌వోకు మాధవీలత చెప్పారు. దీంతో రఫత్ ఉన్నీసా వెళ్లిపోవటంతో వారి కుటుంబ సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయటంతో బీఎల్‌వో అరుణ మలక్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు మాధవీలతపై కేసు నమోదు చేశారు. కాగా, సంతోషినగర్ కాలనీలోని గోల్డెన్ జూబ్లీ స్కూల్‌లోని పోలింగ్ కేంద్రంలో బాలిక ఓటు వేసినా పోలీసులు, ఎన్నికల అధికారులు ప్రేక్షక పాత్ర వహించారని, వీరు ఎంఐఎంతో కుమ్మక్కై రిగ్గింగ్‌కు సహకరించారని మాధవీ లత ఆరోపించారు. చాంద్రాయణగుట్ట, రియాసత్‌నగర్ డివిజన్‌లో 40వ నంబర్ పోలింగ్ బూత్‌ను ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు నివాస గృహంలో ఏర్పాటు చేయడమే కాకుండా యథేచ్ఛగా ఇంటి గేట్లు మూసివేసి,రిగ్గింగ్ పాల్పడ్డారని మాధవీలత ఆరోపించారు. స్వల్ప ఉద్రిక్తత నెలకొన్నది.

కాంగ్రెస్, బీజేపీ నేతల డబ్బు పంపిణీ

మియాపూర్/వీణవంక, మే 13: లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీ నాయకులు డబ్బు పంపిణీకి యత్నించారు. శేరిలింగంపల్లిలోని హైదర్‌నగర్ డివిజన్ హెచ్ఎంటీ శాతవాహన నగర్‌లో కాంగ్రెస్ నేత, మాజీ కార్పొరేటర్ భాను, ఆ పార్టీకి చెందిన కార్యకర్త ఓటరు జాబితా స్లిప్పులతో పాటు డబ్బులను పంపిణీ చేశారు. బీఆర్ఎస్, బీజేపీ కార్యకర్తలు అక్కడికి చేరుకొని రూ. 2.90 లక్షల నగదు, ఓటరు స్లిప్పులను స్వాధీనం చేసుకొని పోలీసులకు అప్పగించారు. కరీంనగర్ జిల్లా వీణవంక మండలం చల్లూరులో సోమవారం ఉదయం పోలింగ్ జరుగుతుండగా బీజేపీకి ఓటేయాలని ఆ పార్టీ నాయకుడు రామిడి ఆదిరెడ్డి ఓటర్లకు డబ్బును పంపిణీ చేశారు. ఫ్లయింగ్ స్క్వాడ్ ఇన్‌చార్జి వడ్లకొండ ఐలయ్య ఆదిరెడ్డిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొని, ఆయన వద్దనుంచి రూ.11 వేలను స్వాధీనం చేసుకొన్నారు. అధికారుల ఫిర్యాదు మేరకు ఆదిరెడ్డిపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ తిరుపతి తెలిపారు.

'నారాయణఖేడ్ ఆర్డీవోపై చర్య తీసుకోవాలి'

హైదరాబాద్, మే 13 (నమస్తే తెలంగాణ): ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు నిబంధనల ప్రకారం రెమ్యూనరేషన్ చెల్లించాలని అడిగిన ఉపాధ్యాయులపై పోలీసులతో లాఠిచార్జీ చేయించిన నారాయణఖేడ్ ఆర్డీవోపై చర్యలు తీసుకోవాని యూటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే జంగయ్య, చావ రవి డిమాండ్ చేశారు. ఎన్నికల విధుల్లో పీవో, ఏపీవోలకు టీఏ, డీఏ కింద రోజుకు రూ.600, ఓపీవోలకు రూ.400 చెల్లించేలా రాష్ట్ర ప్రభుత్వం జీవో 61ని ఈ నెల 11న విడుదల చేసిందని గుర్తు చేశారు. ఈ ప్రకారమే మెదక్ నియోజకవర్గం పరిధిలోని మెదక్, నర్సాపూర్, సిద్దిపేట, గజ్వేల్ నియోజకవర్గాల్లో పీవో, ఏపీవోలకు రూ.3,150లు చెల్లించగా, నారాయణఖేడ్‌లో రూ.2400 మాత్రమే ఇచ్చారని తెలిపారు. ఒకే పార్లమెంట్ నియోజకవర్గంలో చెల్లింపులో తేడా ఎందుకని ప్రశ్నించినందుకు యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి టీ లక్ష్మిరెడ్డి, ఇతర ఉపాధ్యాయులపై ఆర్డీవో ఆదేశాల మేరకు పోలీసులు విచక్షణా రహితంగా లాఠీచార్జి చేసి గాయపరిచారని వారు పేర్కొన్నారు.

ఓటేయడానికి వస్తూ ముగ్గురి దుర్మరణం

- టిఫిన్ చేస్తుండగా దూసుకొచ్చిన బస్సు
- మృతుల్లో భార్యాభర్తలు, కొడుకు

రఘునాథపల్లి, మే13 : ఓటేయడానికి వస్తూ రోడ్డు పక్కన టిఫిన్ చేస్తుండగా ఆర్టీసీ బస్సు దూసుకు రావడంతో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు దుర్మరణం చెందారు. ఈ ఘటన జనగామ జిల్లా రఘునాథపల్లిలో సోమవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ ఎస్ఆర్ఆర్ తోటకు చెందిన తెలుకలపల్లి రవీందర్ (35) తన భార్య జ్యోతి (32), కుమారుడు భావేష్ (10)తో కలిసి హైదరాబాద్ నుంచి స్కూటీపై వరంగల్‌కు వస్తున్నారు. మార్గమధ్యలోని రఘునాథపల్లిలోని హెచ్‌పీ పెట్రోల్ బంక్ సమీపంలోని మొబైల్ టిఫిన్ సెంటర్ వద్ద ఆగి టిఫిన్ చేస్తున్నారు. హైదరాబాద్ నుంచి వరంగల్ వైపు వెళ్తున్న గరుడ బస్సు అతివేగంగా వచ్చి వారిపైకి దూసుకొచ్చింది. దీంతో జ్యోతి అక్కడికక్కడే మృతిచెందగా, రవీందర్, భావేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం జనగామ ఏరియా దవాఖానలో చేర్పించారు. మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలిస్తుండగా ఇద్దరు మృతి చెందారు. సోమయ్యకుంట తండాకు చెందిన టిఫిన్ సెంటర్ నిర్వాహకులు సంతోష్ కుమార్, శ్రీకాంత్, కొయ్యడ ప్రభాకర్‌కు గాయాలు కాగా హైదరాబాద్‌కు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై నరేశ్ యాదవ్ తెలిపారు.

ఈ నెలలోనే వీసీ పోస్టులు ఖాళీ

21న తొమ్మిది మంది వీసీల పదవీ విరమణ

కొత్త వీసీల నియామకానికి అడ్డంకిగా ఎన్నికల కోడ్

ఈసీ అనుమతి కోరనున్న సర్కారు

హైదరాబాద్, మే 13 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలోని పలు వర్సిటీ వీసీ పోస్టులు ఈ నెలలోనే ఖాళీకానున్నాయి. 21న తొమ్మిది వర్సిటీల వీసీలు పదవీ విరమణ చేయనున్నారు. మూడేండ్ల గడువు పూర్తికానుండటంతో ఉస్మానియా, కాకతీయ, పాలమూరు, శాతవాహన, మహాత్మాగాంధీ, బీఆర్ అంబేద్కర్, పొట్టి శ్రీరాములు తెలుగు, జేఎన్టీయూ, జవహర్‌లాల్ నెహ్రూ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ వీసీలు తమ బాధ్యతల నుంచి వైదొలుగుతారు. ఇక తెలంగాణ వర్సిటీ వీసీని ఆయా పదవి నుంచి తొలగించగా, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం ఇన్‌చార్జి వీసీగా కొనసాగుతున్నారు. వీసీల పదవీకాలం ముగియనుండటంతో గత జనవరిలోనే ప్రభుత్వం నోటిఫికేషన్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే. మొత్తం పది వర్సిటీల వీసీ పోస్టులకు 1,382 దరఖాస్తులొచ్చాయి. 312 మంది ఆశావహులు ఒకటి కంటే ఎక్కువ దరఖాస్తులు అందజేశారు. ముగ్గురు సభ్యులతో కూడిన సెర్చ్ కమిటీ ఈ దరఖాస్తులను పరిశీలించి ముగ్గురు ప్రొఫెసర్ల పేర్లను ప్రభుత్వం ద్వారా గవర్నర్ పరిశీలకు పంపిస్తుంది. సెర్చ్ కమిటీలు వేయాల్సిన తరుణంలో రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చింది. ఎన్నికల కోడ్ అడ్డంకిగా మారడంతో ప్రక్రియ ముందుకు సాగలేదు. ఈ నెల 13న ఎన్నికల పోలింగ్ ముగియనున్నది. పోలింగ్ ముగిసిన తర్వాత సెర్చ్ కమిటీ సమావేశాలను నిర్వహించాలని సర్కారు భావిస్తున్నది. ఇందుకు ఎన్నికల సంఘం అనుమతి కోరనున్నది. సెర్చ్ కమిటీ సమావేశాల నిర్వహణ, వీసీల నియామకానికి ఈసీ అనుమతి కోరనున్నట్టు విద్యాశాఖకు చెందిన ఓ ఉన్నతాధికారి తెలిపారు. ఇందుకు ఈసీ అనుమతిస్తే ఈ నెల 21లోపు వీసీలను నియమించాలన్న పట్టుదలతో ప్రభుత్వం ఉన్నది. ఇది సాధ్యపడని పక్షంలో ఐఏఎస్ అధికారులను ఇన్‌చార్జి వీసీలుగా నియమించాలని ప్రభుత్వం భావిస్తున్నది.



వర్సిటీల వారిగా దరఖాస్తులు

వర్సిటీ	దరఖాస్తులు
అంబేద్కర్	208
ఉస్మానియా	193
పాలమూరు	159
శాతవాహన	158
మహాత్మాగాంధీ	157
కాకతీయ	149
తెలంగాణ	135
జేఎన్టీయూహెచ్	106
తెలుగు వర్సిటీ	66
జేఎన్ఎఫ్ఏయూ	51
మొత్తం	1,382

BLOCKBUSTER నేడే చూడండి

సంధ్య 70 ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

MYTHRI THEATRES
జగదాంబ 70 - ఘట్‌కేసర్ 11.15,2.30,6.15,9.30
First Air Conditioned Theatre with Dolby Atmos in Hyderabad (Single Screen)
రాజధాని 70 - బిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PVR ఆర్.కె - బంజారాహిల్స్ 1.45,7.35,11.00PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.10,2.05,8.05,11.00
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.00,1.55,7.45,10.40
PVR నెక్టస్ మాల్ - కూకట్‌పల్లి 11.20,2.15,5.10,8.05,11.00
PVR గలేరియా - పంజాగుట్ట 11.00,1.55,7.45,10.40
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 10.35,2.00,7.50,10.45
PVR పివిఆర్ - మూసారంబాగ్ 10.50,1.45,7.35,10.30
PVR ప్రెస్టిజ్ ప్లైమ్ - గచ్చిబౌలి 11.10,7.55,10.50PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 11.10,2.05,8.05,11.00
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 11.10,2.05,7.55,10.50
PVR ఎస్2 ఎ/సి - మల్లాపూర్ 12.45,3.40,6.35,9.30
Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి 11.00,1.50,7.30,10.20
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి 11.00,5.10,8.00,10.50
Cinépolis డి.ఎస్.ఎల్. - ఉప్పల్ 11.30,5.10,8.00,10.50
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 12.00,2.50,8.30,11.20
Cinépolis సుధ ఎ/సి - శాలిబండ 12.00,5.10,8.10,10.55
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 11.10,2.00,7.30,10.30
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 11.00,1.55,4.50,7.40,10.40
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 10.30,1.20,7.15,10.10
INOX పత్వనెక్లిస్ మాల్స్ - కవాడిగూడ 10.40,1.30,7.35,10.30
INOX అశోక ఎ/సి - వై.జంక్షన్ 11.20,4.50,7.45,10.40
మీరజ్ సినిమాస్ - బిలిసుఖ్‌నగర్ 11.10,5.00,10.40PM
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్ 11.20,2.10,7.50,10.40
మీరజ్ సినిమాస్ - చందానగర్ 11.20,2.10,7.50,10.40
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.10,4.50,7.50,10.40
లక్ష్మీనరసింహ - మియాపూర్ 11.10,4.50,7.50,10.40
AMB ఎఎంఆర్ - మౌలాలి 10.15,1.15,4.15,7.15,10.15
AMB ఎఎంబి - గచ్చిబౌలి 10.50,4.25,7.45,10.45
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ 11.30,4.40,10.00PM
MOVIETIME ప్రైమ్‌మాల్ - సనత్‌నగర్ 1.30,7.30PM
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 11.30,5.00,8.00,10.00
ఎఎఎ - అమీర్‌పేట్ 10.55,4.25,7.35,10.15
ఏషియన్ సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.35,1.30,7.25,10.20
టివోలి - సికింద్రాబాద్ 11.15,4.50,7.40,10.30
విజయలక్ష్మీ - ఎల్‌బినగర్ 2.00,7.45PM
సినీస్టానెట్ ఎ/సి - కొంపల్లి 10.50,7.30,10.35PM
శివరంప - బిలిసుఖ్‌నగర్ 11.15,6.15PM
ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.45,7.40,10.45PM
రాధిక - క్రాస్రా 1.30,10.35PM
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 10.35,3.15,8.35,11.05
జెపి ఎ/సి - చందానగర్ 10.40,4.30,7.20,10.35
షా - చింతల్ 9.30PM
ఎం.జె.ఆర్ - నారపల్లి 10.40,4.30,10.35PM
లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
సినీమార్జ్ - ఆర్.సి.పురం 10.45,1.35,7.30,10.40
జిపిఆర్ - కూకట్‌పల్లి 10.45,4.45,7.45,10.45

భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి 2.45,9.45
ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00
రామకృష్ణ 70 - అబిడ్స్ 11.15,2.15,6.00,9.15
కుమార్ - కాచిగూడ 11.30,2.30,6.30,9.30
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30
శ్రీసాయిరామ్ - మల్కాజ్‌గిరి 2.30,9.45
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15
శ్రీరమణ 70 - అంబర్‌పేట్ 2.00,9.00
SVC శివశక్తి - కాప్రా 11.30,2.30,6.30,9.30
SVC సంగీత ఎ/సి - ఆర్.సి.పురం 2.30,9.30
SVC శ్రీలక్ష్మి ఎ/సి - కర్మన్‌ఘాట్ 2.30,9.30
తాట్కూలి - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ ఎ/సి - మియాపూర్ 2.00,9.00
సుష్మ ఎ/సి - వనస్థలిపురం 2.15,9.15
VLS శ్రీదేవి - చిలకలగూడ 2.30,9.15
సూపర్ ఎ/సి - బాలాపూర్ 2.25,9.15
సర్తకి 70 ఎ/సి - అల్వాల్ 2.30,9.30
రంగ - జీడిమెట్ల 11.15,2.15,6.15,9.15
గణేష్ 70 ఎ/సి - శంషాబాద్ 2.15,9.00
ముక్తా ఎ2 సెన్సేషన్ - ఖైరతాబాద్ 2.30,9.30
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.15,6.15
ఏషియన్ స్వప్న - కాటేదాన్ 2.00,9.00

పరకాల జిల్లా: రాధిక 70 ఎ/సి - వరంగల్; ఏషియన్ జెమిని - వరంగల్; పివిఆర్ యస్2 - వరంగల్; అమృత ఎ/సి - హన్మకొండ; ఏషియన్ శ్రీదేవి - హన్మకొండ; భవాని 70 ఎ/సి - కాజీపేట్; లక్ష్మి - మహబూబాబాద్; శ్రీకళ కళామందిర్ ఎ/సి - జనగాం; ఏషియన్ రామకృష్ణ - తొర్రూర్; కాకతీయ 70 ఎ/సి - పరకాల; శాంతి 70 ఎ/సి - మరిపెడ; జయశ్రీ 70 ఎ/సి - నర్సంపేట్
ఖమ్మం జిల్లా: శ్రీతిరుమల 70 ఎ/సి - ఖమ్మం; పూర్ణ ఎ/సి - కొత్తగూడెం; ఎఎంఆర్ విజయభాస్కర్ - భద్రాచలం; సాయి బాలాజీ ఎ/సి - సత్తుపల్లి; లక్ష్మీశ్రీనివాస ఎ/సి - మధిర; పత్మభూషర్ ఎ/సి - మణుగూరు; కళాంజలి 70 ఎ/సి - ఇల్లందు; లక్ష్మీశ్రీనివాస - అశ్వారావుపేట; వాసవి 70 ఎ/సి - వైరా
కరీంనగర్ జిల్లా: వెంకటేశ్వర ఎ/సి - కరీంనగర్; ప్రతిమా - కరీంనగర్; ముక్తా ఎ2 ఎ/సి - కరీంనగర్; మ్యూజిక్ శోక ఎ/సి - గోదావరిఖని; శ్రీనివాస 70 ఎ/సి - జగిత్యాల; ఏషియన్ సాయికృష్ణ - మెట్‌పల్లి; సంగీత 70 ఎ/సి - పెద్దపల్లి; కిన్నెర 70 ఎంఎం ఎ/సి - కోరుట్ల; వికెఎం 70 ఎ/సి - హుస్నాబాద్
నిజామాబాద్ జిల్లా: SVC విజయ - నిజామాబాద్; పివిఆర్ జోయ ఎ/సి - నిజామాబాద్; గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్; MYTHRI వెంకటేశ్వర - బాన్సువాడ; ఏషియన్ప్రియా థీటర్స్ - కామారెడ్డి
మహబూబాబాద్ జిల్లా: శ్రీకృష్ణ ఎ/సి - మహబూబ్‌నగర్; ఎఐడీ వెంకటేశ్వర్లు - మహబూబ్‌నగర్; సాయిబాబా ఎ/సి - షాద్‌నగర్; SVC సినిమాస్ ఎ/సి - గద్వాల్; వెంకటేశ్వర ఎ/సి - వనపర్తి; MYTHRI పార్థసారథి - కల్వకుర్తి; రవి 70 ఎ/సి - నాగర్‌కర్నూల్; వెంకటేశ్వర ఎ/సి - అచంపేట్; శ్రీనివాస 70 ఎ/సి - జడ్చర్ల; శ్రీదేవి 70 ఎ/సి - కొత్తకోట; వసయాంబ ఎ/సి - ముక్తిపాడు
నల్గొండ జిల్లా: పివిఎస్ సినీమ్యాక్స్ - నల్గొండ; ఏషియన్ రాఘవ - మిర్యాలగూడ; విస్ట్రోన్ మల్టీప్లెక్స్ - మిర్యాలగూడ; వెంకటేశ్వర 70 ఎ/సి - కోదాడ; విష్ణురామ్ 70 ఎ/సి - కోదాడ; ఏషియన్ తిరుమల - సూర్యాపేట్; వెంకటేశ్వర ఎ/సి - నకిరేకల్; అంబిరెడ్డి ఎ/సి - చౌటుప్పల్; లక్ష్మీ ఎ/సి - యాదగిరిగుట్ట; శ్రీనివాస ఎ/సి - హుజూర్‌నగర్
ఆదిలాబాద్ జిల్లా: ఏషియన్ సినరాజ్ - ఆదిలాబాద్; వెంకటేశ్వర ఎ/సి - మంచిర్యాల; తిరుమల 70 ఎ/సి - నిర్మల్; SVC జెమిని - మంచిర్యాల; వెంకటరమణ - సిర్పూర్‌కాగజ్‌నగర్; కమల 70 ఎ/సి - భైంసా; మహాసంద ఎ/సి - లక్సెట్టిపేట్
మెదక్ జిల్లా: ఏషియన్ సాయిదత్త 70 - మెదక్; సరాజ్ ఎ/సి - సంగారెడ్డి; ఏషియన్ మహేశ్వరి - జహీరాబాద్; వెంకటేశ్వర 70 ఎ/సి - సిద్దిపేట్; మహేశ్వరి ఎ/సి - సదాశివపేట్; తిరుమల 70 ఎ/సి - గజ్వేల్
రంగారెడ్డి జిల్లా: SVC తిరుమల - తాండూర్; ఏషియన్ శైలజ - వికారాబాద్; వెంకటేశ్వర ఎ/సి - చేవెళ్ల
రాయచూర్: పూర్ణిమ ఎ/సి - రాయచూర్; మీరజ్ ఎ/సి - రాయచూర్; చంద్రహాస్ ఎ/సి - గంగావతి;